APTEL/2009/29308

స్నేహిత ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

10-04-2026
శుక్రవారం
హైదరాబాద్
సంపుటి: 17 । సంచిక: 167
పేజీలు: 04 । వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్
FOLLOW:
https://epaper.expresstelugudaily.com




## నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే ఇంటర్ ఫలితాల ప్రకటన

- సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే తప్పుడు వార్తలను నమ్మొద్దు
- మూల్యాంకనం పూర్తయ్యే సమయం ఆధారంగానే ఫలితాలు విడుదల
- విద్యాశాఖ ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే విద్యార్థులు, తల్లిదండ్రులు నమ్మాలి: తెలంగాణ విద్యాశాఖ

2

## బెంగాల్ మార్పును కోరుకుంటోంది

### ఇవి సాధారణ ఎన్నికలు కావు

- అభివృద్ధికి, బెంగాల్ చరిత్రను తిరగరాయడానికి ఎంతగానో తోడ్పడతాయి
- టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధి విషయంలో అడ్డుపడుతోంది
- బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ చేసిన మోసాలను బయటకు తీస్తాం
- తృణమూల్ చేసిన పాపాలు వందేళ్లు గడిచినా తొలగిపోవు
- పశ్చిమబెంగాల్ ప్రచారంలో ప్రధాని మోడీ వ్యాఖ్యలు



2

## ఆర్టీసీలో సమ్మె సైరన్

- ఈనెల 23 తర్వాత ఎప్పుడైనా బంద్
- ఈనెల 13 తర్వాత సమ్మెపై స్పష్టత ఇస్తామన్న ఆర్టీసీ జేఏసీ నేతలు
- ఇప్పటికే సమ్మెనోటీసు ఇచ్చామని వెల్లడి
- కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్




2



### కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు

# త్వరగా పూర్తి చేయాలి

### ఏజెన్సీలన్నింటినీ అప్రమత్తం చేసి పనుల్లో వేగం పెంచాలి

కాళేశ్వరం లోని మూడు బ్యారేజీలకు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు పనులను పూర్తి చేయాలన్నారు . వీలైనంత త్వరగా ఈ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో గురువారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు పైన సమీక్ష నిర్వహించారు.మరమ్మత్తుల కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నిరంతరం పర్యవేక్షణ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించిన ఏజెన్సీలన్నింటిని అప్రమత్తం చేసి పనుల్లో వేగం పెంచాలని ఆయన సూచించారు.

- వర్షా కాలానికి ముందే పరీక్షలు, నమూనాల సేకరణ పూర్తి చేయాలి
- ప్రతి పనిలో సీడబ్ల్యూసీ సభ్యులు ఉండేలా చూడాలి
- నిధుల కొరత రానివ్వం.. పనుల్లో జాప్యం జరగడానికి వీల్లేదు
- మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపులు ఏర్పాటు చేయాలి
- పనులు ప్రారంభమయ్యాక స్వయంగా వచ్చి పరిశీలిస్తా

2



## ఇది మొక్కుబడి కార్యక్రమం కాదు

- జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాలను తక్షణమే నిర్వహించాలి
- వారాంతర అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి
- ప్రమాదాల్లో ఎక్కువగా పాదచారులు, ద్విచక్ర వాహనదారులే బాధితులవుతున్నారు
- దీనిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టడం అత్యవసరం
- డీజీపీ శివధర్ రెడ్డి



2

## మూడు ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలి

- 2024-25 రబీ కాలానికి 5 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని కేటాయించాలి
- ఎల్ఎంటీ బియ్యం డెలివరీకి మరో 60 రోజుల పొడిగింపు ఇవ్వాలి
- 2025-26 ఖరీఫ్, రబీ సీజన్ల కోసం బాయిల్డ్ రైస్ సేకరణ లక్ష్యాన్ని మరో 20 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలి
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి మంత్రి ఉత్తమ్ లేఖ



2



### స్త్రీ, శిశు, మాత సంక్షేమం కోసం

## ప్రత్యేక చర్యలు

- క్షేత్రస్థాయిలో అంగన్వాడి సేవల బలోపేతానికి మొబైల్ ఫోన్ల పంపిణీ
- జిల్లాలో రూ. 12 లక్షల వ్యయంతో వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఏర్పాటు చేశాం
- ప్రభుత్వం వృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉంది
- మంత్రి దనసరి అనసూయ

2

### మహిళా కోటాపై కేంద్ర కేబినెట్ నిర్ణయం

# ఏకపక్షం

2011 జనాభా లెక్కలను ప్రతిపాదికగా తీసుకుంటామని చెప్పడం అన్యాయమే

జనగణనలో కులం కాలం ఉన్నా వాళ్లు ఓబీసీలకు చెందుతారనే క్లాసిఫికేషన్ లేదు

- జనగణనలో ఓబీసీ గణన చేయాలి
- దానికనుగుణంగా మహిళా కోటాలో ఓబీసీలకు సబ్ కోటా కల్పించాలి
- ఆ తర్వాతే మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలి
- జాగృతి పోరాటాలతోనే మహిళా బిల్లు కార్యరూపం దాల్చుతోంది
- మహిళా కోటా విషయంలో బీజేపీ చేస్తున్న అన్యాయంపై పోరాటానికి బీసీ మహిళలంతా సిద్ధం కావాలి: కల్వకుంట్ల కవిత



2

### 27 నెలలు క్షోభ అనుభవించా..

## బీఆర్ఎస్‌లో చేరతా

- శేష జీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చింది
- కాంగ్రెస్‌కు రాజీనామా చేసినప్పుడు.. భావోద్వేగానికి గురయ్యా
- కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో నడిచింది
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసుగు చెందారు
- కాంగ్రెస్‌తో అనుబంధం వల్ల జీవన్‌రెడ్డి గతంలో పార్టీ మారలేదు
- ఇప్పుడు మరోసారి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించాం
- రెండ్రోజుల్లో కేసీఆర్‌ను కలుస్తానన్నారు: కేటీఆర్

2



## గోదావరి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు

- సీఎం ఆదేశాలకనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించాలి
- పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలి
- ఈఎన్సీలు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు



2

విలేకరులు కావలెను

స్నేహిత ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
expresstelugudaily.com

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్లు, యాడ్స్ ఏజెంట్స్ వెంటనే కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు..

Contacts
తెలంగాణ
95500 21491




# రెవెన్యూ ఇన్స్ పెక్టర్‌ను ఎప్పుడు నియమిస్తారో ?

- ఓ భూమి మ్యుటేషన్ పనిచేయడానికి మార్చి 17న
- ఓ రైతు నుండి రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డ గత రెవెన్యూ ఇన్స్ పెక్టర్
- అప్పటి నుండి ఖాళీగా ఉన్న పెద్దేముల్ మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ కుర్చీ
- వివిధ పనుల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ప్రతిరోజు తప్పని ఇబ్బందులు
- కార్యాలయానికి రోజూ వస్తున్నా పనులు పూర్తి కాని దుస్థితి
- వివిధ సర్టిఫికెట్ల కోసం ప్రతి రోజు ప్రజల నిరీక్షణ యాతన
- భూ పంచనామాలు ఆలస్యంతో రైతుల ఆవేదన
- ప్రతి రోజు గంటల తరబడి కార్యాలయంలో వేచి చూసి ఇంటి బాట పడుతున్న ఆయా గ్రామాల ప్రజలు
- పెద్దేముల్ మండలానికి ఇద్దరు రెవెన్యూ ఇన్స్ పెక్టర్లు అవసరం..ప్రస్తుతం ఒక్కరు కూడా లేని దుస్థితి
- పనులు నిలిచిపోవడంతో రోజు రోజుకూ పెరుగుతున్న రెవెన్యూ సమస్యలు
- వెంటనే రెవెన్యూ ఇన్స్ పెక్టర్ల ను నియమించాలని పెద్దేముల్ మండల ప్రజల డిమాండ్



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్ పెక్టర్ లేకపోవడంతో వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు ప్రతి రోజు నానా ఇబ్బందులు పడుతున్నారు.గతంలో ఇక్కడ పనిచేసిన రెవెన్యూ ఇన్స్ పెక్టర్ గత నెల మార్చి 17న ఓ భూమికి సంబంధించిన పెండింగ్ మ్యూటేషన్ పనిచేయడానికి ఓ రైతు దగ్గర లంచం డిమాండ్ చేసి రూ.15 వేల రూపాయలను లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడిన విషయం అందరికీ తెలిసిందే! ఆ ఘటన తర్వాత ఇప్పటివరకు పెద్దేముల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్ పెక్టర్ నియామకం జరగకపోవడంతో ప్రజలకు అవసరమైన అనేక రెవెన్యూ సేవలు నిలిచిపోయిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పలు రకాల భూముల సమస్యలపై,పలు రకాల పథకాల అమల కొరకు ప్రతిరోజూ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తమ పనుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది.ముఖ్యంగా కులం,ఆదాయం, నివాసం, ఇతర సర్టిఫికెట్లు,వివిధ రకాల భూముల పంచనామాలు,కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాల అమలుకు పంచనామాలు,భూ సమస్యల పరిష్కారానికి సంబంధించిన పంచనామాలు,పలు రకాల పనులు రెవెన్యూ ఇన్స్ పెక్టర్ ఆధ్వర్యంలో జరగాల్సి ఉండటంతో ప్రస్తుతం అవి పూర్తిగా ఆలస్యమవుతున్నాయి. ముఖ్యంగా పెద్దేముల్ మండలానికి 2 రెవెన్యూ ఇన్స్ పెక్టర్ లు అవసరం ఉన్నప్పటికీ ప్రస్తుతం ఒక్కరు కూడా లేకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. దీంతో కార్యాలయానికి రెవెన్యూ ఇన్స్ పెక్టర్ కోసం ప్రతి రోజు వచ్చే ప్రజలు తమ పనులు పూర్తికాక ఇంటి బాట పట్టాల్సిన పరిస్థితి నెలకొంది.ముఖ్యంగా ఆయా గ్రామాల నుంచి దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులు, మహిళలు,వృద్ధులు, విద్యార్థులు కార్యాలయంలో ఆర్ఐ కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పెద్దేముల్ మండల తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఇతర రెవెన్యూ ఉన్నతాధికారులకు నివేదిక పంపి పెద్దేముల్ మండలానికి నూతనంగా రెవెన్యూ ఇన్స్ పెక్టర్లను నియమించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఇప్పటివరకు ఏలాంటి నియామకాలు జరగకపోవడంతో సమస్య తీవ్రంగా కొనసాగుతోంది. ప్రజలకు అత్యవసరమైన రెవెన్యూ సేవలు అందించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని,పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయానికి తక్షణమే నూతనంగా 2 రెవెన్యూ ఇన్స్ పెక్టర్లను నియమించాలని మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్,ఇతర జిల్లా ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

# చేవెళ్ల పార్లమెంట్‌కు కొత్త శక్తి

**- బీఎస్పీ ఇన్‌చార్జ్‌గా సయ్యద్ అమీర్ నియామకం**



**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి మరింత ఊపు తెచ్చే విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జీలు గౌ. అతర్ సింగ్ రావు (మాజీ ఎమ్మెల్సీ), గౌ. సురేష్ ఆర్య మార్గదర్శకత్వంలో, రాష్ట్ర కోఆర్డినేటర్ బి. చంద్రశేఖర్ ముదిరాజ్ సమాచారంతో కీలక నియామకం జరిగింది.జోన్4 (రంగారెడ్డి) పరిధిలోని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గానికి సయ్యద్ అమీర్ ని నూతన పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ విలేకరుల సమావేశంలో అధికారికంగా ప్రకటించారు.

**గ్రామంలో ఆనందోత్సాహం**

సయ్యద్ అమీర్ నియామకంపై ఆయన స్వగ్రామమైన కోట్ మర్పల్లి గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, స్నేహితులు, అభిమానులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య జీవించిన వ్యక్తికి ఇంత పెద్ద బాధ్యత రావడం గర్వకారణమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

**పార్టీ శ్రేణుల నుంచి శుభాకాంక్షల వెల్లువ**

బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు సయ్యద్ అమీర్ నియామకాన్ని హర్షిస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై చురుకుగా స్పందించే నాయకుడిగా అమీర్ గారు నిలుస్తారని తెలిపారు.

**" *పార్టీని ఉన్నత స్థాయికి తీసుకెళ్తా" – అమీర్***

ఈ సందర్భంగా సయ్యద్ అమీర్ గారు మాట్లాడుతూ, పార్టీ నాపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో బహుజన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి, పార్టీని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని □□ధంగా చెప్పారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.మొత్తంగా, సయ్యద్ అమీర్ నియామకం బహుజన్ సమాజ్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గ్రామ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు పార్టీని మరింత బలపరచే దిశగా ఈ ని యామకం కీలక మలుపుగా మారనుంది.



# సేవా భావంతో కుటుంబాన్ని దత్తతు

**- నందికొట్కూర్ సింగిల్ విండో చైర్మన్ ముత్తుజావలి**

**నందికొట్కూర్,స్నేహ ఎక్స్ ప్రెస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ప్రవేశపెట్టిన కార్యక్రమంలో మార్గదర్శిగా మూర్తుజవల్లి సమాజ సేవ పట్ల ఉన్న నిబద్ధతతో ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకుని ఆదర్శంగా నిలుస్తున్నారు.ఆ కుటుంబంలోని నాగరాజు అనే యువకుడు గ్రూప్ 2 పరీక్షలకు సిద్ధమవుతున్న సందర్భంలో, అతని విద్యాభ్యాసానికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్నారు. పేదరికం వల్ల చదువు ఆగిపోకుండా,యువత తమ లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశంతో నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ మూర్తుజవల్లి తీసుకున్న ఈ నిర్ణయం ప్రశంసనీయమైంది.అతని సహాయంతో నాగరాజు తన లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగుతున్నాడు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత మంది ముందుకు రావడానికి ప్రేరణగా నిలుస్తూ..విద్యా ప్రాధాన్యతను పెంపొందిస్తున్నాయి.అదేవిధంగా నంద్యాల పార్లమెంటు ఇంచార్జీ మంద్ర శివానంద రెడ్డి,ఎమ్మెల్యే గిత్తా జయసూర్య,అద్వర్యలో మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషిచేస్తానని తెలియజేశారు.

# లక్ష్మణసింగ్ ను పరమార్శించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి



**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ముఖ్య అనుచరుడు, ఎస్.బిఐ రిటైర్డ్ ఆఫీసర్ లక్ష్మణ సింగ్ అనారోగ్యంతో ఆత్మకూరు పట్టణంలోని కిషన్ సింగ్ (బొందిలిగేరి) వీధిలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సమాచారం తెలుసుకొని గురువారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి లక్ష్మణసింగ్ ఇంటికి వెళ్లి ఆరోగ్య సమాచారం తెలుసుకొని పరమార్శించారు.ఎండలు బాగా పెరిగాయి,ఆరోగ్యం జాగ్రత్త అని సలహా ఇచ్చి వారి కుటుంబ సభ్యులతో బైరెడ్డి మాట్లాడారు. బైరెడ్డి రాజశేఖరరెడ్డి వెంట మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, బిఎస్ఎన్ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్ తదితరులు ఉన్నారు.





# మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని నంది కాలేజీలో సెన్సస్ కార్యక్రమానికి సంబంధించిన ఎనిమినేటర్లకు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం శిక్షణా తరగతులు ప్రారంభించారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో ఎనిమినేటర్లకు జనగణన విధానాలు, డేటా సేకరణ పద్ధతులు, సాంకేతిక అంశాలపై సమగ్ర అవగాహన మున్సిపాలిటీ కమిషనర్ జి .వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ సెన్సస్ ఆఫీసర్ నాగరాజు,నందికొట్కూరు మున్సిపాలిటీ సెన్సస్ టెక్నికల్ ఆఫీసర్ రంగస్వామి, ట్రైనర్లు రియాజ్ భాషా,ఉషేన్ పాల్గొని ఎనిమినేటర్లకు శిక్షణ ద్వారా ఎనిమినేటర్లు సక్రమంగా బాధ్యతలు నిర్వహించాలని అధికారులు సూచించారు.



# కల్లు సీసాలో ప్లాస్టిక్ వ్యర్థాలు

- ఇదేంటని ప్రశ్నిస్తే తాగుతే తాగండి లేకుంటే మానుకోండి
- చనిపోతే నష్టపరిహారం చెల్లిస్తామంటున్న యాజమాన్యం
- కల్లుబట్టికి తాళం వేసి నిరసన తెలిపిన స్థానికులు



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కల్లు సీసాలో గత నాలుగు రోజులుగా వస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలకు నిరసనగా కళ్ళు ప్రియులు నిరసన తెలిపిన సంఘటన కోటగిరి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.వివరాలలోకి వెళితే.. కోటగిరి మండల కేంద్రంలోని కోటగల్లిలోని కల్లు షాపు 2 వద్ద గత నాలుగు రోజులుగా కల్లు సీసాలో ప్లాస్టిక్ వ్యర్థాలు వస్తున్నాయని కల్లు ప్రియులు పదేపదే చెబుతున్న సంబంధిత యాజమాన్యాలు వారి లోపాలను సరి చేసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు పట్ల స్థానికులు ఆగ్రహానికి గురవుతున్నారు.ఇదేంటని స్థానిక కళ్ళు ప్రియులు చరవాయిని ద్వారా సంబంధిత డిపో వారితో మాట్లాడితే తాగుతే తాగండి లేకుంటే మానుకొండని సమాధానమిస్తూ చనిపోతే కూడా నష్టపరిహారం చెల్లిస్తామని ఘాటైన మాటలు బదులు ఇవ్వడం పట్ల పలువురు కల్లు ప్రియులు ముక్కున వేలేసుకుంటున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన స్థానిక కళ్ళు ప్రియులు గురువారం కల్లు షాపుకు తాళం వేసి కళ్ళు విక్రయించద్దమని తమ నిరసన వ్యక్తం చేశారు.వెంటనే డిపో యజమానులు ఈ విషయం పట్ల సరైన వివరణ ఇచ్చేంతవరకు షాపు ఓపెన్ చేసేదే లేదని స్థానికులు పట్టుపడుతున్న వైనం.స్థానిక కల్లు షాపు సిబ్బంది మాట్లాడుతూ..కల్లు సీసాలో ప్లాస్టిక్ వ్యర్థాలు వస్తున్న మాట నిజమే కానీ ఈ విషయం పట్ల డిపో యజమానుల దృష్టికి తీసుకువెళ్లిన వారు నిర్లక్ష్యం వహించారని సిబ్బంది బాహాటంగా తెలుపడం పలువురికి ఆశ్చర్యానికి గురిచేస్తుంది.







# ఏబీఎన్ రాధాకృష్ణపై కేసు నమోదుచేయాలి

- నియోజకవర్గపు వైఎస్ఆర్సిపి శ్రేణుల డిమాండ్

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లపై అనుచిత వ్యాఖ్యల కథనాలు ప్రచురించడం వైఎస్ఆర్సిపి నాయకుల మహిళను ఆమనపరిచినట్లేనని ఆగ్రహం చెంది ఏబీఎన్ ఎండి.వేమూరి రాధాకృష్ణపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కేసు నమోదు చేయాలని నియోజకవర్గం వైయస్ఆర్సీపీ నాయకులు మన్సూర్, పుల్లెల దివ్య,జగదీశ్వర్ రెడ్డి, తిరుమలేష్ రెడ్డి, జబ్బర్,నాగార్జున రెడ్డిలు నందికొట్కూరు పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి,రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం లకు వినతిపత్రం ఇచ్చి ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుండి పటేల్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అక్కడ "రాధాకృష్ణ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేస్తూ, ఆంధ్రజ్యోతి దినపత్రికను మరియు రాధాకృష్ణ పోస్టర్లను తగులబెట్టి తమ నిరసనను తెలియజేశారు. ముఖ్యంగా వైఎస్ఆర్సిపి నాయకుల మహిళలకు నాయకురానులకు బహిరంగంగా క్షమాపణ చెప్పేంతవరకు రాస్తారోకోలు ర్యాలీలు నిర్వహిస్తామని మండిపడ్డారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ రాధాకృష్ణపై చర్య తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య వైసీపీ నాయకులు,సురేష్ యాదవ్, మాధురి గౌడ్,అశోక్ రెడ్డి, ఓంకార్ రెడ్డి,కృష్ణారెడ్డి,రమణ, బంగారం,హసీనా,సులోచనమ్మ, జనార్దన్ గౌడ్,నాయకులు,మహిళా నేతలు,అనుబంధ విభాగాల ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# విధులకు గైర్హాజరు అయితే కఠిన చర్యలు

- ఆన్‌లైన్ హాజరు లోపాలపై షోకాజ్ నోటీసులు
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల/బేతంచర్ల,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సచివాలయ సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు సేవలను సమర్ధవంతంగా ప్రజలకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు.గురువారం బేతంచెర్ల మండలం ఆర్. కొత్తపల్లె గ్రామంలోని స్వర్ణ గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది ఆన్‌లైన్ హాజరు నమోదును పరిశీలించారు.విధులకు హాజరుకాని పంచాయతీ గ్రేడ్5 సిబ్బంది మరియు వీఆర్వోపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సిబ్బంది ఎవరెవరు ఏ విధులు నిర్వహిస్తున్నారనే అంశంపై కలెక్టర్ వివరణ కోరారు. సచివాలయంలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను సమగ్రంగా పరిశీలించి, వాటి నిర్వహణపై సూచనలు ఇచ్చారు. సచివాలయ ఆవరణలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పబ్లిక్ పర్సెప్షన్ సర్వేలో సాధించిన పురోగతి, ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు, వాటిపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నారా లేదా అనే అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రీసర్వేకు సంబంధించి వీఆర్వో, సర్వేయర్ అందుబాటులో లేరని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ,వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మిగిలిన సచివాలయ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అలాగే ప్రజా ఫిర్యాదుల విభాగం పనితీరును కూడా కలెక్టర్ సమీక్షించారు.





# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- హౌసింగ్ ఏఈ అక్రమ్

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హౌసింగ్ ఏఈ ఆక్రమ్ తెలిపారు. ప్రస్తుతం మండలానికి 455 ఇండ్లు మంజూరయ్యాయని, ఇందులో 280 ఇళ్లకు శంకుస్థాపన పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మరో 203 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు.లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసేలా పనులను వేగవంతం చేసి,సకాలంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

# అత్తాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా పనిచేస్తాం

- గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి

**నవాబ్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నవాబుపేట్ మండల పరిధిలోని అత్తాపూర్ గ్రామాన్ని అభివృద్ధిపరిచే విధంగా చర్యలు చేపడతామని గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ. నూతనంగా గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిచినప్పటినుండి గ్రామంలో ఉన్న ప్రతి సమస్యలను తీర్చే విధంగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు అదే విధంగా గ్రామ అభివృద్ధి కోసం 35 లక్షల నిధులు తీసుకురావడం జరిగిందని ఆ నిధులతో సిసి రోడ్లు కల్వర్టు పనులు అదేవిధంగా డ్వాక్రా మహిళ భవనం ఫుడ్ షెడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని భవన నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు అదేవిధంగా గ్రామంలో ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తీర్చే విధంగా కష్టపడి పని చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఇచ్చే పథకాలను గ్రామంలోని ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. త్వరలోనే గ్రామపంచాయతీ నూతనంగా నిర్మించి ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను తీర్చి గ్రామాభివృద్ధికి తోడ్పడుతామన్నారు త్వరలోనే 100 డ్రైనేజీని కూడా తీసుకువచ్చి పనిచేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామంలో ఎంతో ఇబ్బందికరంగా ఉన్న రోడ్లను నూతనంగా సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని గ్రామంలో మరికొన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు తోటి సీనియర్ నాయకులతో పాటు గ్రామ నాయకులతో సలహాలు తీసుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధిపరిచే విధంగా చర్యలు చేపడతానన్నారు.

# ఎంఈఓ నర్సింగ్ రావుపై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నాను

**తపస్ పెద్దేముల్ మండల ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ అనిల్**

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జనగణన విధుల కేటాయింపు విషయంలో పెద్దేముల్ మండల విద్యాధికారి (ఎంఈఓ) నర్సింగ్ రావు పై తాను చేసిన ఆరోపణలకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నానని తపస్ పెద్దేముల్ మండల ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ అనిల్ తెలిపారు.ఈ మేరకు గురువారం ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు.ఈ సందర్భంగా తపస్ పెద్దేముల్ మండల ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ అనిల్ మాట్లాడుతూ..జనగణన విధుల కేటాయింపు విషయంలో పెద్దేముల్ మండల విద్యాధికారి (ఎంఈఓ) పై తాను చేసిన ఆరోపణలకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నానని అన్నారు.అయితే ఈ విషయంలో పెద్దేముల్ మండల తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ సూచనతో వారి సమక్షంలోనే ఎంఈఓ నర్సింగ్ రావు భవిష్యత్ లో ఏలాంటి పొరపాట్లకు తావు ఇవ్వనని హామీ ఇవ్వడంతోనే,ఎంఈఓ మానసిక క్షోభ చెందినదానికి మాత్రమే తాను క్షమాపణలు చెప్పడం జరిగిందని, కానీ తాను చేసిన ఆరోపణలు తప్పు కావని,వాటికి మాత్రం క్షమాపణలు తాను చెప్పలేదని పట్లోళ్ల అనిల్ పేర్కొన్నారు.కాకపోతే నేను అనని మాటలను పెద్దేముల్ మండల ఎంఈఓ నర్సింగ్ రావు పూర్తిస్థాయిలో వక్రీకరించి మీడియాకు ఓ పత్రికా ప్రకటనను ఇవ్వడం అక్షేపణీయమని అన్నారు.అనిల్ వెంట తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల బస్వరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆనందం,మండల అధ్యక్షులు జంగం సంతోష్,మండల కోశాధికారి సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు.





# బైక్ అదుపుతప్పి ఇద్దరికి స్వల్ప గాయాలు

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బైకు అదుపు తప్పి రోడ్డు ప్రమాదం ఈ ఘటన అల్లాదుర్గం మండలం కాగితంపల్లి గ్రామ శివారులో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గొల్ల కుంట తండాకు చెందిన విస్లావత్ రాకేష్, కేతవత్ అనిల్ ఇద్దరి కలిసి శంకరంపేట్ వెళ్లి ఇంటికి వస్తున్న సమయంలో ప్రమాదవశత్తు బైకు అదుపుతప్పి ప్రమాదం జరిగింది ఒకరికి గాయాలు మరొకరికి కాలు విరిగినట్లు స్థానికులు తెలిపారు. వీరిని అంబులెన్స్ లో జోగిపేట ప్రభుత్వ ఆసుత్రి తరలించారు.